తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025
సంపుటి 62
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




- రాష్ట్ర అభివృద్ధిలో యాదవులది కీలక పాత్ర
- ప్రభుత్వంలో యాదవులకు తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తాం
- నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా నిలబడేది యాదవులు
- యాదవుల అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారింది
- సదర్ కార్యాక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

తరంగాయాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : హైదరాబాద్‌లో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన సదర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యాదవులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యం, సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇందిరా పార్క్ – ఎన్టీఆర్ స్టేడియంలో యాదవ సోదరులు శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ కార్యక్రమంలో సీఎం రేవంత్ ప్రసంగించారు. నమ్మిన వారికోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా యాదవులు అండగా నిలబడుతారని, వారి అండతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శ నగరంగా మారిందని ప్రశంసించారు. యాదవ సోదరుల ఖదర్ హైదరాబాద్ సదర్ అని, ఎంతో చరిత్ర కలిగిన సదర్ ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరినప్పుడు వెంటనే ఆమోదించడమే కాకుండా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. యాదవుల సహకారంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ గారితో పాటు సదర్ సమ్మేళన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికే రెఫరెండం : కేటీఆర్

- రాష్ట్రంలో బుల్డోజర్ పాలన సాగుతోందని కేటీఆర్ విమర్శ
- కమీషన్ల కోసం కేబినెట్‌లోనే మంత్రులు గొడవ పడుతున్నారని ఆరోపణ
- బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్న కేటీఆర్



వివరాలు 2 లో..

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

### - తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక

- మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ
- లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
- మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
- కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ



వివరాలు 2 లో..

## 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది - సీఎం రేవంత్

- మరింత వేడెక్కిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వాతావరణం
- బీజేపీ-బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయంటూ రేవంత్ రెడ్డి విమర్శలు
- లోక్‌సభ ఎన్నికల్లోనూ ఇదే వ్యూహం అమలు చేశారన్న సీఎం



తరంగాలు న్యూస్ / డెస్క్(అక్టోబర్ 19) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం

మిగతా 2 లో..




## హైదరాబాద్ మెట్రోలో కలకలం.. ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!



- హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం
- మూసాపేట స్టేషన్‌లో బ్యాగ్ స్కానింగ్‌లో గుర్తించిన సిబ్బంది
- బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- యువకుడిపై కేసు నమోదు చేసి విచారణ
- గత నెలలో ఇదే స్టేషన్‌లో కత్తిపోట్ల ఘటన

2

## కానిస్టేబుల్ ను పొడిచి చంపిన రాక్షసుడు దొరికాడు...!

- నిజామాబాద్‌లో కానిస్టేబుల్‌ను హత్య చేసిన నిందితుడు అరెస్ట్
- పరారీలో ఉన్న రియాజ్‌ను ఓ పౌరుడి సాయంతో పట్టుకున్న పోలీసులు
- నిందితుడిని పట్టుకునే క్రమంలో పౌరుడికి కూడా గాయాలు



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : నిజామాబాద్‌లో సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు పోలీసులకు చిక్కాడు. రెండు రోజుల క్రితం కానిస్టేబుల్‌ను కత్తితో పొడిచి చంపిన పాత నేరస్థుడు షేక్ రియాజ్‌ను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఓ సామాన్య పౌరుడి సాహసంతో నిందితుడిని పట్టుకోవడం గమనార్హం. నిజామాబాద్ 6వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగాపూర్ వద్ద రియాజ్ ఉన్నాడన్న పక్కా సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించిన రియాజ్‌ను, అక్కడే ఉన్న ఆసిఫ్ అనే యువకుడు పట్టుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో రియాజ్ తన వద్ద ఉన్న కత్తితో ఆసిఫ్‌పై దాడికి తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. ఈ పెనుగులాటలో రియాజ్, ఆసిఫ్ ఇద్దరికీ గాయాలవడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని ఎన్‌కౌంటర్ చేశారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఖండించారు. రియాజ్‌ను ప్రాణాలతోనే పట్టుకున్నామని, అతనిపై కాల్పులు జరిపినట్లు వస్తున్న ప్రచారంలో నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.

అసలేం జరిగింది?.. అక్టోబర్ 17వ తేదీ రాత్రి ఓ బైక్ దొంగతనం కేసులో కానిస్టేబుల్ ఇ. ప్రమోద్ (42), తన మేనల్లుడితో కలిసి రియాజ్‌ను పట్టుకున్నారు. బైక్‌పై తమ మధ్యలో నిందితుడిని కూర్చోబెట్టుకుని తీసుకెళుతుండగా, 24 ఏళ్ల రియాజ్ అకస్మాత్తుగా కత్తితో కానిస్టేబుల్ ప్రమోద్‌పై దాడి చేశాడు. అడ్డుకోబోయిన కానిస్టేబుల్ మేనల్లుడిని కూడా పొడిచాడు. అనంతరం తన స్నేహితుల సహాయంతో అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ప్రమోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన డీజీపీ బి. శివధర్ రెడ్డి, నిందితుడిని వెంటనే పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిజామాబాద్ సీపీ సాయి చైతన్య 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రియాజ్ కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి రెండు రోజుల వ్యవధిలోనే నిందితుడిని పట్టుకోవడంలో పోలీసులు విజయం సాధించారు.

# కాంగ్రెస్ పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికే రెఫరెండం : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరగబోయే ఉపఎన్నిక, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, శాంతిభద్రతల పరిస్థితికి, విశ్వసనీయతకు ఒక ప్రజా తీర్పు (రెఫరెండం) వంటిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో ఇతర పార్టీల నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కీలక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేసి, ప్రజలపై బుల్డోజర్ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన '420 హామీలు' ఇచ్చి ప్రజలను వంచించిందని, వారి నాటకాలను తిప్పికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా రద్దు చేసేందుకు వారికి మరింత ధైర్యం వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. "కాంగ్రెస్‌ను ఓడిస్తేనే, కనీసం కొన్ని హామీలైనా నెరవేర్చాలనే ఒత్తిడి వారిపై ఉంటుంది" అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో బుల్డోజర్ పాలన, పరిపాలనా గందరగోళం నెలకొన్నాయని కేటీఆర్ ఆరోపించారు. కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హైదరాబాద్ పురోగతి, తెలంగాణ సమగ్రాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయాయి" అని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సరైన రాజ్యాంగబద్ధమైన కసరత్తు లేకుండా చేసిన ప్రకటనలు కోర్టుల్లో నిలబడలేకపోయాయని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్, బీజేపీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేయాలని ఆయన సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జాతీయ పార్టీలు చేసే ఎలాంటి నిజాయతీ ప్రయత్నానికైనా రాజ్యసభలో బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కేబినెట్‌లోని మంత్రులు కమీషన్ల కోసం, అంతర్గత ఆధిపత్యం కోసం పోరాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. "మేడారం జాతర పనుల నుంచి టెండర్ల కేటాయింపుల వరకు ప్రతి విషయంలో మంత్రులు వ్యక్తిగత లాభం కోసమే గొడవ పడుతున్నారు. కేబినెట్‌లోనే మంత్రులు ఇలా కమీషన్ల కోసం కొట్టుకుంటుంటే, ఇక రాష్ట్రాన్ని ఎవరు పాలిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తూ ముఖ్యమంత్రి హైదరాబాద్ భవిష్యత్తుపై నీళ్లు చల్లారని ఆయన విమర్శించారు. ప్రజా రవాణాను పక్కనపెట్టి, కాంగ్రెస్ నేతల భూముల విలువ పెంచడానికే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

# దీపావళి సౌరభం

విద్యుద్దీపాల కాంతులను వద్దని,
మట్టి ప్రమిదలతో ఇంటిని అలంకరిద్దాం,
అమ్మవారి కన్నుల్లో వెలుగు జ్యోతులు,
కాంతిమయంగా చూసి ఆనందిద్దాం.

కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా,
మట్టి దీపాలలో జ్యోతులు వెలిగిద్దాం,
పూరి గుడిసెల్లో అమావాస్య చీకట్లు మాయమై,
వెలుగు పుష్పాలతో విరాజిల్లెను ఆకాశం

మనం అందించే చిన్న పైకంతో,
ప్రమిదల తయారీ కుటుంబాల ఆకలి తీర్చి,
వారి ఇంటి ముంగిట దీపాల తేజం, ఈ
భవ్య దీపావళి సౌరభం చిగురించేలా చేద్దాం

మహిళలు అబల కాదు, సబల అని చాటిన
రోజు, చెడుపై మంచి జయించిన శుభ
దినం, వెలుగు దివ్వెను ఆర్పే వడివడి గాలిని,
తట్టుకొని, దేదీప్యమానంగా వెలుగుతూ,
కష్టాలు క్షణికమని చాటే దీపావళి
జరుపుకుందాం

పెద్దలు, పిల్లలు, పాపలు ఒక్కచోట చేరి,
సంతోషంగా దీపాల వెలుగులో మునిగి,
జరుపుకునే ఈ దివ్య దీపావళి,
మనసును ఆనందంతో నింపే పండుగా
మలచుకుందాం

ఈ దీపావళి మీ జీవితంలో చీకట్లను తొలగించి, కొత్త ఆశల వెలుగులను నింపాలని, బాణాసంచా లేకుండా, ప్రకృతి సౌందర్యంతో, కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని, మీకు, మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు..!



రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
చరవాణి: 9347042218

# మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

## – తెలంగాణ నేతలకు బండి సంజయ్ తీవ్ర హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో



అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# హైదరాబాద్ మెట్రోలో కలకలం.. ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!


మొదటిపేజీ తరువాయి..

తరంగాయాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడు ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం తన బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో షాక్‌కు గురైన భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు అతడిని విచారిస్తున్నారు. కాగా, గత నెలలో ఇదే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది - సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తరంగాయాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు. ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని




పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# 25 నుంచి కవిత 'జాగృతి జనం బాట'.. శ్రీవారి ఆశీస్సుల కోసం తిరుమలకు



తరంగాయాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 19) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత త్వరలో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. 'జాగృతి జనం బాట' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆమె తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కవిత వెల్లడించారు. ఈ కార్యక్రమం సుమారు నాలుగు నెలల పాటు కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలోనే, కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆదివారం ఉదయం తన భర్త అనిల్‌తో కలిసి తిరుమల చేరుకున్న కవిత, వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయం వద్దకు చేరుకున్న కవిత దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మృతుడికి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 19, (తరంగాలు): మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల కనుకయ్య మరణించిగా విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎట్లా వెంకటయ్య , అనంతరం వారికి ఆర్ధిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీను,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్, ఎడ్ల బిక్షపతి, ఎడ్ల వెంకటస్వామి, ఎడ్ల ఏశోబు, ఎడ్ల అనిల్, పాల్గొన్నారు

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడిగా చిర్ర యాకాంతం గౌడ్



కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్.19, తరంగాలు : తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రం మండలానికి చెందిన శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఎన్నికైనట్లు ట్రస్మా రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కేసముద్రం మండలం తిమ్మంపేట లోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ ఆవరణలో ఆదివారం ట్రస్మా మహబూబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ట్రస్మ 2025-27 సంవత్సరాలకు గాను జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా వక్కంతుల అప్పారావు బ్రిలియంట్ హై స్కూల్ డోర్నకల్, కోశాధికారిగా కేతిరెడ్డి నరేష్ రెడ్డి అభ్యాస స్కూల్ తొర్రూర్, లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నా ప్రతి కరస్పాండెంట్ మిత్రునికి, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాబోవు రెండు సంవత్సరాలలో ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి సభ్యుల సహకారంతో కృషిచేసానన్నారు,.ఈకార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డిలు మరియు ట్రస్మ బాధ్యులు వెంకటరెడ్డి, రమేష్ రావు, భూపాల్ రావు, శంభా రెడ్డి, దేవేందర్ రెడ్డి, జి ఎన్ రెడ్డి, జయప్రకాష్, పరమాత్మ చారి, ప్రభాకర్ రావు, మల్లారెడ్డి, యాకయ్య, డంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కి హాజరైన నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి





తరంగాలు అక్టోబర్ 19 నెక్కొండ : నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ మృతిచెందగా చిత్రపటానికి పూలు వేసి ఆమె యొక్క పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నెక్కొండ నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి పాలాయి శ్రీనివాస్ డాక్టర్ పులి అనిల్కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి పర్వతగిరిమాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ తోకల శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి మాదటి శ్రీనివాస్ లావుద్యా తిరుమలేష్అనుముల శ్రీధర్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష - రాముగుంటుపల్లి ప్రభాకర్ రావు మెట్టు నర్సింహా రెడ్డి వజ్రాల శేఖర్ రెడ్డి ముప్వ వెంకటేశ్వర్ రెడ్డి బత్తుల సుబ్బారెడ్డి బంజర్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు వనం యాకాంతమ్ ఇదునూరి ప్రభాకర్ ఎడ్ల సురేందర్ మాచర్ల శేషగిరి ఇండ్ల రవీందర్ దుడిమెట్ల రాజమౌళి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవాలు

- కవులు, రచయితలు, కళాకారుతో ఆత్మీయ సమ్మేళనం.
- మారుతున్న కాలానికనుగుణంగా వృత్తిలో మార్పులు తేవాలి
- కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ..
- రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాలలో రాణించాలి
- రాష్ట్ర కేజీ కేఎస్ వార్షికోత్సవ సభలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు






నర్సంపేట అక్టోబర్ 18 తరంగాలు: బీసీలకు రాజకీయ విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం నిర్వహించిన బీసీ బందు కార్యక్రమం విజయవంతమైంది నర్సంపేట నియోజకవర్గం లోని ఆయా మండలాల పరిధిలో బి ఆర్ ఎస్ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార సముదాయాలు విద్యాసంస్థలు ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. నర్సంపేట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ అధ్యక్షతన బంద్ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు అయినా కాంగ్రెస్ బిజెపి బంధు కార్యక్రమంలో పాల్గొనడం సిగ్గుచేటని వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ఈ రెండు పార్టీలు రాజీనామా చేయాలన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజకీయ విద్య ఉద్యోగాలలో అవకాశం కల్పిస్తామని వారి మేనిఫెస్టోలో పొందుపరిచి వాటిని అమలు చేయడానికి చిత్తశుద్ధి లేకుండా బీసీల పైన కపట ప్రేమను చూపిస్తున్నాయని విమర్శించారు కోర్టులలో చెల్లని రాజ్యాంగ విరుద్ధమైన జీవోలను ఆర్డినెన్స్లను బిల్లులను తీసుకువచ్చి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది అన్నారు. డెడికేషన్ కమిషన్ ద్వారా చేయాల్సిన కులగనలను అశాస్త్రీయంగా రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ద్వారా చేపట్టి దానిని పబ్లిక్ డోమైన్ లో పెట్టకుండా కాలయాపన చేసి బీసీలకు రిజర్వేషన్లను అందకుండా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన బిల్లులను ఆర్డినెన్సను గవర్నర్ మరియు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగానే కుట్రపూరితంగా జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చి రిజర్వేషన్ ప్రక్రియకు ఆటంకం కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం హడావుడిగా రిజర్వేషన్ ప్రక్రియను చేసి బీసీల ఆత్మస్థైర్యాన్ని ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని కేంద్రంలో గత 70 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో చట్టం చేయకుండా తొమ్మిదవ షెడ్యూల్లో బీసీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లను కల్పించకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ బిజెపి లేనన్నారు అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లకు మద్దతు తెలిపి గవర్నర్ వద్ద రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న ఆర్డినెన్స్ బిల్లులను క్లియర్ చేయకుండా రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న మరో పార్టీ బిజెపి అన్నారు. రాజకీయ విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లభించే వరకు బి ఆర్ ఎస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలంగాణ బీసీ సమాజం రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలకు పాల్గొనే అర్హత కూడా లేదన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ల పైన చిత్తశుద్ధి లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీలు తిరుగుబాటు చేయాలని ఈ రెండు ప్రభుత్వాల మెడలు వంచితేనే బీసీలు 42 శాతం రిజర్వేషన్లను సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు కూడా పార్లమెంటులో బీసీల కోసం చట్టం తీసుకు వచ్చి రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు రూరల్ పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ కౌన్సిలర్లు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి సర్పంచులు వార్డుల అధ్యక్షులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు రూరల్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు అనుబంధ సంఘాల బాధ్యులు యూత్ నాయకులు మహిళ నాయకులు విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్లబెల్లి లో జరిగిన బీసీ బందు కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మురళీధర్, నల్లబెల్లి మాజీ సర్పంచ్ నాన బోయిన రాజారాం యాదవ్ మండల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలో జరిగిన బిసి బంద్ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి మండల నాయకులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఖానాపురం మండలంలో జరిగిన బీసీ బంద్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట నర్సయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్ తో పాటు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ప్లేట్స్ - గ్లాసులు వాడితే లక్ష రూపాయలు పైన్ వేయాలి

- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్స్
- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న !





మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు : ప్రపంచాన్ని వణికిస్తున్న పెద్ద సమస్య ప్లాస్టిక్ భూతం దీని వల్ల కాలుష్యం పెరిగిపోయి భూగర్భ జలాలు కూడా భూమిలోకి ఇంకి పోవుడం లేదు వీటి వల్ల రానున్న రోజులల్లో తాగటానికి నీళ్లు కూడా దొరికే పరిస్థితి ఉండదాని సర్వేలు చెపుతున్నాయి హైద్రాబాద్ సిటీలల్లో 3 వేల పిట్లు వేసిన బోరు పడే అవకాశం లేదు అని సాయిలు టెస్టు చేసిన సైంటిస్టులు చెప్పుతున్నారు. వీటిని నియంత్రించడం పెద్ద కష్టమేమీ కాదు ఎందుకంటే వీటికి సంబంధించిన చట్టాలు వున్నాయి ఇంతకు ముందు ఏదైనా పంక్షండ్లు చేస్తే మోదుగు ఆకులతో కుట్టిన ఇస్తరులు.అరటి ఆకులలో బోజనం పెట్టీ టెంట్ హౌస్ షాప్ నుంచి స్టీల్ గ్లాసులు కిరాయికి తెచ్చి నీళ్ళు పోసేవారు ఇలా చెయ్యడం వల్ల అనాడు ప్రజలు ఆరోగ్యంగా ఉండేవాళ్ళు.నేడు కోట్ల నుంచి లక్షలలో ఖర్చులు పెట్టీ ప్లాస్టిక్ ప్లేట్స్ లో బోజనంపెట్టీ ప్లాష్టిక్ గ్లాసుల్లో నీళ్ళు పోసి ప్రజలకు క్యాన్సర్కు కారణం అవుతున్నారు అంటే భోజనం పెట్టీ ఒక జబ్బును అంటకడుతున్నారు అందుకే ప్లాస్తిక్ కవర్లు ఎవ్వరైతే వాడుతారో వారికి పెద్ద మొత్తంలో పైన్ వెయ్యాలి అలాగే పంక్షన్ హల్లకు, షాపుల వారికి నోటీసులు ఇచ్చి వారి పంక్షన్ హాల్ ముందు ఒక బోర్డు పెట్టాలి మా పంక్షన్ హాల్లో ప్లాస్టిక్ వాడకం నిషేదం అని అలాగే షాపులముందు కూడా మా షాపులో ప్లాస్టిక్ వాడకం నిషేదం అని ఇలా చెయ్యని వాళ్లకు లక్ష రూపాయలు పైన్ వెయ్యాలి విరితో పాటు ఎవ్వరైతే చేతి సంచి తీసుకుని రాని ప్రజలకు కూడ పైన్ వెయ్యాలి ఇలాంటి విషయాల్లో ఎంఎల్ఏలు, ఎంపీలు, మంత్రులు జోక్యం చేసుకోవద్దని అన్నారు. కొన్ని మున్సిపాలిటీలు సూర్యపేటను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతే బాగుంటుందని తెలిపారు లాక్ డౌన్ సందర్భంగా మహబూబాబాద్ లో చాలా మట్టుకు కవర్లు వాడలంటేనే భయ్యపడేవారని ఎందుకో తెలియదు గానీ మళ్ళీ విచ్చల విడిగా ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి దీనికి కారణం మున్సిపాలిటీ అధికారులే కారణమని ఇప్పటికైనా ప్లాస్టిక్ వాడకం పైన అధికారులు ఉక్కు పాదం మోపాలని అన్నారు.

# తెలంగాణ ప్రజలకు దీపావళి పండుగ, సదర్ ఉత్సవాల శుభాకాంక్షలు - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు దీపావళి (దీపాల పండుగ), సదర్ ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై విజయం సాధించిన మంచికి ప్రతీక ఈ దీపాల పండుగ,వెలుగుల వేడుక అని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇది నరకాసురుడిని వధించిన మంచి రోజు అని, భక్తి శ్రద్ధలతో ధనలక్ష్మికి ప్రత్యేక పూజలు చేసే, సర్వజన హితాన్ని కోరుతూ నోముకునే శుభ దినమని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ పర్వదినం సందర్భంగా యాదవ సమాజం సదర్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ పర్వదినాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవలసిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, సిరి సంపదలతో తులతూ గాలని, వెలుగులు ప్రసరించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎంపీ ఆకాంక్షించారు. ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని, ఆరోగ్యాన్ని ఆహ్వానించే దీపావళి పండుగ నాడు లక్ష్మీదేవి మీ ఇంటిల్లిపాదినీ సకల శుభాలతో అనుగ్రహించాలని కోరుకుంటున్నానని ఎంపీ పేర్కొన్నారు. బాణా సంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకో వాలని, భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకో వాలని ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు.

# ఎంపీ కడియం కావ్యకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మానసిక దివ్యాంగ చిన్నారులు

**- దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి డా. కడియం కావ్య**





హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు : హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు ఆదివారం దీపావళి పండుగను పు-రస్కరించుకుని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయానికి వచ్చి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని కలిశారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన దీపాలను అందజేసి ఎంపీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య వారి ఆరోగ్యం, అభ్యాసం గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, దీపావళి అనేది చీకటిని తొలగించి వెలుగును పంచే పండుగ మాత్రమే కాదు, మన హృదయాల్లో ప్రేమ, ఆనందం వెలిగించే ఉత్సవం అన్నారు. ప్రతి ఇంటిలో వెలుగు దీపమెలా ప్రకాశిస్తుందో, ప్రతి మనస-ులోనూ సానుభూతి, స్నేహం వెలగాలని ఈ పండుగ మనకు బోధిస్తుందన్నారు. ఈ రోజు మానసిక దివ్యాంగ చిన్నారులు అందజేసిన దీపాలు తన మనసులో ప్రత్యేక వెలుగుని నింపాయన్నారు. వారి చిరునవ్వులు నిజమైన దీపావళి వెలుగుల్లా అనిపిస్తున్నాయి అని అన్నారు. ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు సమాజంలో సగౌరవంగా జీవించే వాతావరణం ఏర్పడేందుకు అందరూ తోడ్పడాలని ఎంపీ పిలుపునిచ్చారు. అనంతరం దివ్యాంగ చిన్నారులకు స్వీట్స్ తినిపించి దివాళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనోవికాస కేంద్రం ఫౌండర్ రామలీల, ఈసీ మెంబర్ కళ్యాణ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ

తరంగాలు న్యూస్ / తుర్కపల్లి, అక్టోబర్ 19 : తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉపాధి హామీ పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఘనంగా నిర్వహించారు. అడిషనల్ డీఆర్డీఓ గుర్రం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గతంలో నిర్వహించిన పనుల తీరు, ఖర్చు చేసిన నిధులు, కార్మికులకు చెల్లించిన వేతనాలపై సమగ్రంగా చర్చించారు. ఆడిట్ వివరాలు, ఉపాధిహామీ మొత్తం పనులు 416
కూలీల వేతనాలు 4,99,96,026/-,
మెటీరియల్ 3655168/-
మొత్తం.. 53651194/-
పి ఆర్ వర్క్స్ 36 పనులు
కూలీల వేతనాలు 10928/-,
మెటీరియల్ 19682926/-,
మొత్తం.. 19682925/
చేపట్టిన పనుల రకాలు




భూమి అభివృద్ధి ,
నీటి కుంటల నిర్మాణం, మట్టి రోడ్స్, వనమహోత్సవం, పండ్లతోటలు, పశువుల పాకలు, సీసీ రోడ్స్, స్మశాన వాటికలు కొలతలల్లో చిన్న చిన్న తేడాల వలన టీ ఏ ల ద్వారా రూపాయలు 3000/- రికవరీ చేయాలనీ ప్రిసీడింగ్ అధికారి ఆదేశించారు. ఈ ప్రజావేదికలో ఉపాధి హామీ పనుల అమలులో పారదర్శకత, బాధ్యతాయుత విధానాలను పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిస్టెంట్ విజిలెన్స్ అధికారి, మందాడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీఓ గీత రెడ్డి, అంబుడ్స్ పర్సన్ వీర మల్లు, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎస్ క్యూ సి పషియొద్దీన్, ఏఈపీఆర్ చక్రధర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ గోవింద్ కాశన్న, ఏపీవో ఎర్ర నారాయణ, ఈసీ యశోద
టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, సోషల్ ఆడిట్ బీఆర్పీఎస్, వీఎస్ఏ, మేట్స్ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెక్కొండలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని కలిసిన చెన్నారావుపేట మండల పాత్రికేయుల కమిటీ



తరంగాలు అక్టోబర్ 19 నెక్కొండ : టిపిసిసి సభ్యులు నెక్కొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ దివంగత సుశీలమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఆదివారం రోజు నెక్కొండ మహేశ్వర గార్డెన్లో జరిగిన దశదినకర్మకు చెన్నారావుపేట మండల పాత్రికేయులు కలిసి నెక్కొండకు చేరుకుని దివంగత సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి తో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుబాన్, మల్లాడి వీరారెడ్డి, మధ్యబోయిన రమేష్ యాదవ్, కూస సుదర్శన్, చిలుకల పెళ్లి రాజు, తోగరు బుచ్చిరెడ్డి, బేతి రజాకర్, పోగుల అశోక్, కొయ్యల భాస్కర్ పాల్గొన్నారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్



పాలేరు ఆర్సీ,19అక్టోబర్ (తరంగాలు): తిరుమలాయపాలెం మండల ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దీపాల పండుగ అంధకారంపై వెలుగుని చెడుపై మేలు గెలిచిన సంకేతమని, ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందం సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ఆనంద ఉత్సవాలతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పేదలు నిరుపేదలు స్త్రీలు పిల్లలు అందరికీ వెలుగులు పంచే దీపావళి పర్వదినం సామాజిక సమానత్వానికి ప్రతిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలకు అభివృద్ధి ఆరోగ్యం సంతోషం కలగాలని కోరిన మందాడి ఇజ్రాయిల్ ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా కలిసి దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవజ్యోత్ పట్నాయక్ పిసిసి పరిశీలకులను రేణుకను కలిసిన మండల అధ్యక్షులు.



తరంగాలు అక్టోబర్ 19 చెన్నారావుపేట నర్సంపేట పట్టణంలోని ఆదివారం జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఎన్నిక సందర్భంగా ప్రక్రియలో భాగంగా ఆదివారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని. కలిసి చర్చించిన ఏఐసీసీ పరిశీలకులు నవజ్యోత్ పట్నాయక్,పీసీసీ పరిశీలకులు శ్రీమతి రేణుక మరియు శ్రీ ఆదర్శ్ అనంతరం క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. సిద్దన. రమేష్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్. తప్పేట. రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు. బండి. హరీష్, యు-వజన కాంగ్రెస్ నాయకులు తప్పేట అఖిల్ లు ముఖ్య అతిధి ని కలిశారు

## మాజీ సర్పంచ్ తల్లి భౌతిక కాయానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



తరంగాలు, అక్టోబర్ 19 చెన్నారావుపేట అమీనాబాద్ తండాలోమాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.. ఆదివారం అమీనాబాద్ తండాలో మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ తల్లి సుక్కమ్మ మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి బాలరాజు మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్ దయ్యాల లింగమూర్తి మొగులోజు దామోదర్ జాటోతు రఘు దారావత్ బీమా గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాతి శ్రీను దారావత్ రాములు,మిల్కూరి రవీందర్ రెడ్డి ఊరుగొండ కుమార్ స్వామి గోనెకుమారస్వామి సింగరబోయిన రాజు అయిత తిరుపతి బోడ స్వామి గోనె రాజన్న దారావత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 19, (తరంగాలు) : సామాన్యులకు వెనుక బడిన జాతుల మేలు కోరకు కృషి చేస్తూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పరితపించే నాయకులులిమాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో పర్యటించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ముదిరాజ్ సంఘం నాయకులు నీలం రాజయ్య నీలం రమేష్ తండ్రి నీలం రామచంద్రు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా నేడు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన తాటికాయల లక్ష్మి కుటుంబాన్ని పరా మర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారితోపాటుగా జఫర్గడ్-2 కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్, మంచాల శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు ఎండీ. హబీబాన్, నల్లబోయిన రాజు, మామిడాల మధు, సిద్ధం లింగన్న, జనగాం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మొగిలి, పాక ఉదయ్ కిరణ్, పార్టీ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## రామా శ్రీనును పరామర్శించిన మంత్రి తుమ్మల



పాలేరు ఆర్సీ, 20అక్టోబర్ ( తరంగాలు) : కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రామా శ్రీనివాసరావు ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. శ్రీను తల్లి కళావతి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక భద్రకాళి దేవస్థానం

- అమ్మవారిని దర్శించిన మఠాధిపతులు
- దైవసాన్నిధ్యంతో భక్తులకు ఆధ్యాత్మిక స్ఫూర్తి
- కొనసాగుతున్న ధర్మ ప్రచార యాత్ర







వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు : పురాతన చారిత్రక క్షేత్రం వరంగల్‌లోని భద్రకాళి దేవస్థానం ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా నిలుస్తోందని సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం వారు అమ్మవారి దర్శించుకున్నారు. వారికి ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతు లు భద్రకాళి అమ్మవారి సన్నిధిలో దేశ ప్రజల శాంతి, ఐక్యత, ధర్మాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రవచనామృతాన్ని అందిస్తూ భద్రకాళి అమ్మవారు సాక్షాత్ శక్తిస్వరూపిణి. ఆమె కృప లభిస్తే జీవితంలో ధైర్యం, జ్ఞానం, కరుణ కలుగుతాయి. భక్తులు భయం లేకుండా సత్యమార్గంలో నడవాలి. సనాతన ధర్మం నిలిచే చోటే ఆధ్యాత్మిక వెలుగు ఉంటుంది అన్నారు. భద్రకాళి అమ్మవారి ఆలయంలో మఠాధిపతుల దర్శనంతో భక్తులలో ఆనందం వెల్లివిరిసింది. భక్తులు, అధికారులు పీఠాధిపతుల ను దర్శించి ఆధ్యాత్మిక ఆనందం పొందారు.

# స్వర్ణకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- అప్పుల బాధలు తాళ్లలేక స్వర్ణకారుడు ఆత్మహత్య
- కార్పోరేషన్ జ్యువెలరీ వ్యవస్థలో లోపాలు గుర్తించి స్వర్ణ కార వ్యవస్థ ను ఆదుకోవాలి
- పట్టణ స్వర్ణ కార సంఘం సభ్యులు వేణు చారి, పాండురంగ చారి



తరంగాలు న్యూస్, మెదక్, అక్టోబర్ 19 : స్వర్ణకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని మెదక్ పట్టణ స్వర్ణ కార సంఘం సభ్యులు వేణు చారి, పాండురంగ చారిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంకు చెందిన స్వర్ణకారుడు లష్కరి నరేష్ చారి (40) చేతి పని లేక పూట గడవ లేని స్థితిలో ఆర్థిక ఇబ్బందులు చుట్టూ ముట్టడంతో తీవ్ర మన స్తపానికి ఇంట్లో ఎవరు లేని సమయాన్ని చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పిం చారు. బంధువులు, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా చేతి పనులు లేక బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతుం డంతో పరిస్థితి విషమంగా ఉ ందని చేసేదేమీ లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కి భార్య ఇద్దరు కుమార్తెలు కలరు.. కార్పోరేట్ జ్యువెలరీ వ్యవస్థలు స్వర్ణ కారులను శాసించడంతో చేతివృత్తి పని చేసుకునే వారు పట్టెడన్నం కోసం జ్యువెలరీ దుకాణాల ముందు అన్నమొ రామచంద్ర అంటున్న కడుపు నిండా పట్టెడన్నం కోసం అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోతు న్నారు. ఇది నేటి స్వర్ణ కారుల బతుకు జీవితం, చేతి నిండా పని లేక వారు రెండు పూటలా భోజనం లేక దుకాణం, ఇల్లు కిరాయిలు, పిల్లల స్కూల్ ఫీజు లు కట్టలేక ప్రతి రోజూ చస్తు బతుకుతు ప్రాణాలు తీసుకున్న సంఘటన పట్టణ స్వర్ణ కార సంఘం లో విషాదం నెలకొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని వారు కోరారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దీపావళి




వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 19,తరంగాలు : చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం దీపావళి పండుగ అని,లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. లక్ష్మీదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు నింపాలని కోరుతూ ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా, ఐకమత్యంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు సూచిస్తూ, టపాకాయలు కాల్చేటప్పుడు పిల్లలు, పెద్దలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు.

# నిరుపేదకు అండగా మజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

## - వైద్యం కోసం లక్షన్నర ఎల్ఓసి అందజేత



తరంగాలు న్యూస్ / కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ నివాసి అయిన మల్లుల చంద్ర శేఖర్ కు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్ర శేఖర్ కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక స్థోమత లేకపోవడంతో, ఆయన కుటుంబ సభ్యులు శ్రీశైలం గౌడ్‌ను వారి నివాసం వద్ద కలిసి పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ చంద్ర శేఖర్ వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన రూ. 1,50,000ల విలువైన ఎల్ఓసి ను మంజూరు చేయించారు. అనంతరం లబ్ధిదారుడు చంద్ర శేఖర్ తక్షణమే సాయం అందించినందుకు ముఖ్య మంత్రికి, సంబంధిత మంత్రులకు, తమకు అండగా నిలిచిన కూన శ్రీశైలం గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, గుబ్బల రమణ, పాటిల్, సతీష్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థినులకు రాష్ట్రస్థాయిలో చోటు

తరంగాలు న్యూస్ / తుర్కపల్లి, అక్టోబర్ 19 : భువనగిరిలోని జూనియర్ కళాశాలలో ఈ నెల 14వ తేదీన నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ వాలీబాల్ సెలక్షన్లలో తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో జరిగిన ఈ ఎంపికల్లో తుర్కపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినులైన అంజలి (సీఈసీ సెకండియర్), సౌమ్య (ఎంపీసీ సెకండియర్) లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థినులు ఈ నెల 19, 20 తేదీలలో సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులను తీర్చిదిద్దిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ రెడ్డిని కూడా ఆమె ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయుల బృందం, తోటి విద్యార్థులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



# అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న మెదక్ నియోజకవర్గం - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్

తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 19 : మెదక్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్ అన్నారు. మెదక్ మండలం మంబోజిపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ స్టీల్ ఇండస్ట్రీస్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతరావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలన లో మెదక్ అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా మెదక్ నియోజకవర్గం అభివృద్ధి లో వేగంగా దూసుకుపోతుందన్నారు. మెదక్ మరింత అభివృద్ధి కావాల్సిన అవసరం ఉందన్నారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ మెదక్ అభివృద్ధి పై ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి అనేక నిధులు తెచ్చారాని, ఇంకా నిధులు తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉప్పల



రాజేష్, వెంకట రమణ, బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మినారాయణ గౌడ్, లింగం వసంత్ కుమార్, హనుమాన్ స్టిల్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు అఖిల్ రెడ్డి, అరవింద్ గౌడ్, సృజన్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం

- ❖ ఫైర్ డిపార్ట్మెంట్ 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి
- ❖ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 19 : జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయమని, ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. రామాయంపేట మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని ఆదివారం కలెక్టర్ సందర్శించారు. ఫైర్ స్టేషన్ కేంద్రంలో పలు రకాల పరికరాల పనితీరు, వాహనాల ఉపయోగం సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు అభినందనీయమని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది శిక్షణ పరికరాలు, భవన భద్రతా నియమాలు వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆపద సమయాల్లో ప్రజల



నుంచి వచ్చేటటువంటి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ



తరంగాలు న్యూస్ / ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 20 : తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్యనాయకుల తో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం తుర్కయంజాల్ పరిధిలోని తులిప్స్ గ్రాండ్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ ఎంపి.రాబర్ట్ బ్రూస్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర జిల్లా, మండల, మున్సిపల్, నాయకులతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 19 : ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నిండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. చీకటి నుంచి వెలుగులోకి, చెడుపైన మంచి దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు సంపదలు సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద దీపాలు వెలగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, 19 అక్టోబర్, తరంగాలు : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖశాంతులతో పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఘనత కేసీఆర్ దే

## - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు: స్వరాష్ట్రం లో ఓరుగల్లు కు పూర్వ వైభవం తేవాలని మన బిడ్డలకు కొలువులు దొరకాలని కేసీఆర్ తపన తోనే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు అంకురార్పణ జరిగిందని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ దయ వలన వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రస్తుతం గణేశ, గణేశ ఎకస్పియర్, యంగ్ వన్, కిటెక్స్ సంస్థలు తమ తమ యూనిట్లను మొదలు పెట్టాయన్నారు. తెలంగాణ ఉజ్వల ప్రగతికి తార్కాణం ఓరుగల్లు మెగా టెక్స్ టైల్



పార్క్ అని ఆ ఘనత కేసీఆర్ దే అని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# పర్వతగిరి మండల ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 19, తరంగాలు: స్వరాష్ట్రం లో ఓరుగల్లు కు పూర్వ వైభవం తేవాలని మన బిడ్డలకు కొలువులు దొరకాలని కేసీఆర్ తపన తోనే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు అంకురార్పణ జరిగిందని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ దయ వలన వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రస్తుతం గణేశ, గణేశ ఎకస్పియర్, యంగ్ వన్, కిటెక్స్ సంస్థలు తమ తమ యూనిట్లను మొదలు పెట్టాయన్నారు. తెలంగాణ ఉజ్వల ప్రగతికి తార్కాణం ఓరుగల్లు మెగా టెక్స్ టైల్ పార్క్ అని ఆ ఘనత కేసీఆర్ దే అని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.



# ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 19 : ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగాలని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మెదక్ మండలంలోని పాతూరు సబ్ స్టేషన్ ను ఆదివారం కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యుత్ శాఖ సిబ్బందిని కలిసి విద్యుత్ సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కె-ర్యాంప్ రేటింగ్స్‌పై నిర్మాత ఆవేదన

- కె-ర్యాంప్ మూవీ థాంక్స్ మీట్‌లో కీలక వ్యాఖ్యలు చేసిన నిర్మాత రాజేశ్ దండా
- సమీక్షకులు రేటింగ్ విషయంలో పక్షపాతం చూపిస్తున్నారని ఆవేదన
- బాహుబలి అయినా 'కె-ర్యాంప్' అయినా సమీక్షకులు సమానంగా చూడాలని వినతి

శనివారం విడుదలైన 'కె- ర్యాంప్' సినిమాకు తక్కువ రేటింగ్స్ రావడంతో నిర్మాత రాజేశ్ దండా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన మూవీ థాంక్స్ మీట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రేక్షకులను అలరించాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీశామని, ఇందులో లాజిక్స్ కోసం వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతి ఒక్కరికీ వారి అభిప్రాయం ఉండొచ్చు కానీ పక్షపాతం మాత్రం సరికాదని ఆయన అన్నారు. కొందరు సమీక్షకులు ఒక సినిమాకు తక్షణమే రివ్యూలు ఇస్తున్నారు, మరికొన్ని సినిమాల విషయంలో మాత్రం గంటల తర్వాత రేటింగ్ నిర్ణయిస్తున్నారు. ఈ ద్వంద్వ ధోరణి ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న నిర్మాత కాబట్టి ఏం చేసినా భరిస్తాడని అనుకుంటున్నారా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది నా ఒక్కరి బాధ కాదు, మా వంటి చిన్న నిర్మాతలందరి సమస్య అని రాజేశ్ దండా పేర్కొన్నారు. పక్షపాతం చూపడం తనకు బాధ కలిగిస్తుందన్నారు. బాహుబలి అయినా 'కె-




ర్యాంప్' అయినా సమీక్షకులు సమానంగా చూడాలని కోరారు. సినిమా వినోదం కోసం తీశామని, ప్రేక్షకులే తమకు న్యాయనిర్ణేతలని వారే సినిమాను ముందుకు తీసుకెళ్తారని రాజేశ్ దండా ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, సినిమా హీరో కిరణ్ అబ్బవరం కూడా నిర్మాత అభి-ప్రాయాన్ని సమర్థిస్తూ మాట్లాడారు.

# బండ్ల గణేష్ ఇంట దీపావళి వేడుకలు..

## - హాజరైన టాలీవుడ్ హేమాహేమీలు



టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్ల గణేశ్ నివాసంలో ఈసారి కూడా దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఆయన ఇంట పండుగ సందడి నెలకొంది. బండ్ల గణేష్ ఆహ్వానం మేరకు పలువురు సినీ ప్రముఖులు ఆయన నివాసానికి విచ్చేసి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెగాస్టార్ చిరంజీవి, హీరో వెంకటేశ్, యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ, నిర్మాత నవీన్ యెర్నేని తదితరులు హాజరై సందడి చేశారు. అందరూ పండుగ వాతావరణంలో మునిగిపోయి, కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగారు. బండ్ల గణేశ్ స్వయంగా అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి, వారితో సరదాగా ముచ్చటించారు. వేడుకల సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# నా శరీరానికి 119 కుట్లు పడ్డాయి

## - షాకింగ్ నిజం చెప్పిన హీరో విశాల్!



యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విశాల్, తన ఆరోగ్యం గురించి ఒక షాకింగ్ నిజాన్ని బయటపెట్టారు. సినిమాల్లో డూప్ సహాయం లేకుండా స్వయంగా స్టంట్లు చేసే ఆయన, ఈ క్రమంలో తన శరీరానికి ఏకంగా 119 కుట్లు పడ్డాయని వెల్లడించారు. ఈ విషయం తెలిసి ఆయన అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వివరాల్లోకి వెళితే... విశాల్ త్వరలో 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్' పేరుతో ఒక పాడ్‌కాస్ట్ ప్రారంభించబోతున్నారు. దీనికి సంబంధించిన ప్రోమోను ఇటీవల విడుదల చేశారు. ఈ ప్రోమోలో ఆయన మాట్లాడుతూ... "ఇప్పటి వరకు నేను సినిమాల్లో డూప్‌ను చూడలేదు. నా శరీరంలో నూట పంతొమ్మిది కుట్లు ఉన్నాయి" అని తెలిపారు. సినిమాల పట్ల, ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల పట్ల ఆయనకున్న అంకితభావానికి ఈ మాటలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా, విశాల్ ఇటీవలే చిత్ర పరిశ్రమలో 21 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. 2004 సెప్టెంబర్ 10న విడుదలైన 'చెల్లమే' చిత్రంతో ఆయన నటుడిగా అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన తన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులు, గురువు యాక్షన్ కింగ్ అర్జున్, దర్శకులు, నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, మీడియా మిత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అభిమానుల ప్రేమ, ప్రోత్సాహమే తనను నడిపిస్తున్న బలమని విశాల్ పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించి, విశాల్ త్వరలోనే నటి సాయి ధన్షికను వివాహం చేసుకోబోతున్నారు. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా కొత్త ప్రయాణాలు ప్రారంభిస్తున్న విశాల్, తన పాడ్‌కాస్ట్ ద్వారా మరెన్నో ఆసక్తికర విషయాలు పంచుకుంటారని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# దైవం విధించే శిక్ష నుంచి తప్పించుకోలేరు


## - నటి ప్రత్యూష తల్లి!





చాలా చిన్న వయసులోనే ఇండస్ట్రీకి వచ్చిన ఆర్టిస్ట్ ప్రత్యూష. చక్కని కనుముక్కుతీరు కలిగిన ప్రత్యూష చాలా తక్కువ సమయంలో వరుస అవకాశాలను అందుకుంటూ దూసుకెళ్లింది. ఆ తరువాత అనుమానాస్పద స్థితిలో మరణించింది. అప్పటి నుంచి నేరస్థులను శిక్షించాలంటూ ప్రత్యూష తల్లి సరోజినీదేవి న్యాయ పోరాటం చేస్తున్నారు. తాజాగా ఆమె ఈ విషయాన్ని గురించి 'సుమన్ టీవీ'తో మాట్లాడారు. "మా అమ్మాయి ప్రత్యూష 16 ఏళ్లకే ఇండస్ట్రీకి వచ్చింది. చనిపోయినప్పుడు ఆమె వయసు 19 ఏళ్లు. 2002లో తనని చంపేశారు. అప్పటి నుంచి న్యాయపోరాటం చేస్తూనే ఉన్నాను. 'మా అమ్మాయిని చంపేశారు .. నాకు న్యాయం చేయండి' అనే మాటకే నేను కట్టుబడి ఉన్నాను. మా అమ్మాయిని చంపినవాళ్లు .. వాళ్ల కుటుంబ సభ్యులు నా కళ్లముందు నిస్సిగ్గుగా తిరుగుతున్నారు. వాళ్లలో ఎలాంటి బాధా లేదు. ఈ కేసు విషయంలో ఏమీ చేయలేకపోయినవాళ్లు తమని క్షమించమని నాతోనే అన్నారు" అని చెప్పారు. " మా పాప చావు బ్రతుకుల్లో ఉందని తెలిసినప్పుడు వెళ్లాను. అయితే ట్రీట్మెంట్ జరుగుతోందని చెప్పి నన్ను దగ్గరికి వెళ్లనీయలేదు. అక్కడి నుంచే రాజకీయాలు మొదలయ్యాయనే సంగతి నాకు ఆ తరువాత తెలిసింది. ఎప్పటికైనా చట్టం వాళ్లను శిక్షిస్తుంది .. నేను అది చూస్తాను. నాకు డబ్బు పలుకుబడి లేని కారణంగా ఒకవేళ వాళ్లు తప్పించుకోగలిగినా, ఆ దేవుడు విధించే శిక్ష నుంచి మాత్రం తప్పించుకోలేరు" అని అన్నారు.

# పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన పరిణీతి చోప్రా



ప్రముఖ బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా, రాజకీయ నాయకుడు రాఘవ్ చద్దా దంపతుల ఇంట ఆనందం వెల్లివిరిసింది. వీరిద్దరూ తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందారు. పరిణీతి ఆదివారం ఓ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సంతోషకరమైన వార్తను ఈ జంట తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు ఓ అందమైన సందేశాన్ని పోస్ట్ చేశారు. "వాడొచ్చేశాడు! మా అబ్బాయి... అతను లేని జీవితాన్ని ఇప్పుడు ఊహించుకోలేకపోతున్నాం. మా చేతులు నిండాయి, మా హృదయాలు మరింతగా నిండాయి. మొదట మేమిద్దరం ఉన్నాం, ఇప్పుడు మాకు సర్వస్వం లభించింది" అంటూ భావోద్వేగభరితమైన నోట్‌ను రాసుకొచ్చారు. ఈ వార్త తెలియగానే అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రసవం కోసం పరిణీతి కొద్ది రోజుల క్రితమే ఢిల్లీకి చేరుకున్నారని సమాచారం. ఆదివారం ఉదయం ఆమె ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ప్రసవం చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల క్రితం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో పరిణీతి, రాఘవ్ వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. 2023 సెప్టెంబర్ 24న జరిగిన ఈ వేడుకకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వంటి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరయ్యారు. బాలీవుడ్ గ్లామర్, రాజకీయ వైభవం కలగలిసిన ఈ పెళ్లి అప్పట్లో దేశవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించింది. లండన్‌లో చదువుకునే రోజుల్లో మొదలైన వీరి స్నేహం, కొన్నేళ్ల తర్వాత ప్రేమగా మారి పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com